దండేపల్లి : మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మందమర్రి రూరల్ : తుర్కపల్లిలో..

రెబ్బెన : గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయంలో..

సీసీసీ నస్పూర్ : నస్పూర్ టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద..

వేమనపల్లిలో..

అధినేతకు అభిమానంతో..

కాసిపేట : గనిపై కార్మికులు, టీబీజీకేఎస్ నాయకులు

ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేకులు కోసి, పటాకులు కాల్చి.. నాయకులు, కార్యకర్తల సంబురాలు
- ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్ల పంపిణీ
- ఆయా చోట్ల పలు సేవా కార్యక్రమాలు

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో నాయకులు, శ్రేణులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ కార్యాలయాలు, గనులు, విభాగాలు, కూడళ్లలో కేకులు కట్‌చేశారు. ఒకరికొకరు తినిపించుకున్నారు. కేసీఆర్ కోసం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రగతి పథకంలో నడిపించారని గుర్తుచేశారు. ప్రజలంతా ఆయనను తెలంగాణ జాతిపితగా పిలుచుకుంటున్నారని, ఆయన పాలనే కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

జైపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కెరమెరి : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ మోతీరాం

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 17 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి హాజరై, కేకే కట్ చేశారు. అంతకు ముందు మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రాన్ని పదేళ్లు ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చెదరని ముద్రగా నిలిచిపోయాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు అలీ బిన్ హైమద్, సంజీవ్, నాయకులు గంధం శ్రీనివాస్, కలాం, నిసార్, హైమద్, భీమేష్, అహ్మద్, శ్రీధర్ రెడ్డి, బలరాం, రవి, సత్తన్న, సుప్రజ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఫిబ్రవరి 17 : బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్‌చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌కు ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణాధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, పట్టణ మైనారిటీ అధ్యక్షుడు అలీ, పట్టణ నాయకులు ఆవుల కొమరయ్య, సుందర్ రావు, సాజిద్, ఖలీల్, పాషా, కలీం, ఖలీల్, కొమ్మెర లక్ష్మణ్, మల్లయ్య, మణి, మహేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. హరిత సేన ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటారు. హరిత సేన వ్యవస్థాపకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి పూర్ణ చందర్ ఆదేశాల మేరకు కార్యక్రమ చేపట్టినట్లు బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బడికల శ్రావణ్ తెలిపారు. హరిత సేన సభ్యులు బొంతల శ్రీనివాస్, అలీ, అరుణ్, వినయ్, సాగర్ పాల్గొన్నారు.

తాండూర్ మండల కేంద్రంలోని సేవా జ్యోతి శరణాలయంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బోడ సతీశ్, మొగిలి శంకర్, గట్టు సంతోష్ కుమార్, కిష్టఫర్, ప్రదీప్ రావ్, జాడి పోశం, చింటూ, గొర్లపల్లి విజయ్, ఎం రవీందర్, లతీఫ్ పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 17 : మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, ఐసీడీఎస్ మాజీ ఆర్గనైజర్ అత్తి సరోజ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నస్పూర్ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, సాగి వెంకటేశ్వరరావు, బేర సత్యనారాయణ, మందపల్లి శ్రీనివాస్, సందెల వెంకటేశ్, జూపాక సుధీర్, వంగ తిరుపతి, ఎడ్ల శంకర్ పాల్గొన్నారు.

చెన్నూర్, ఫిబ్రవరి 17 : చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో నియోజకవర్గ స్థాయి నాయకుడు రాజా రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నవాజ్, మాజీ కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీనివాస్, తుమ్మ రమేశ్, జోడు శంకర్, వేల్పుల సుధాకర్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, రైతు బంధు సమితి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు, కుబి డె వెంకటేశం, కుబిడె మధు, పురాణం లక్ష్మీకాంత్, సా యి, గొంతుమేర, బాపు, సంతోష్, రాజలింగు, రమేశ్‌గౌడ్, పద్మ, మొండి, అమిద్‌ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్/కోటపల్లి, ఫిబ్రవరి 17 : చెన్నూర్, కోటపల్లి మండల కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పీఏసీఎస్ ప్రెసిడెంట్ సాంబగౌడ్, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్, నాయకులు కొట్టె నారాయణ, రాళ్లబండి శ్యాం, అక్కల మధు, ఆసంపల్లి సంపత్, పున్నం, గుగ్లోత్ బాపు, గోనె మోహన్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 17 : నస్పూర్ కాలనీలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు ఎండీ లాలా, గోనె స్వామి, గొర్ల సంతోష్, బుడ్డి ప్రసాద్, వెంకట్‌రెడ్డి, దుర్గం రవికుమార్, పాదం శ్రీనివాస్, జగదీష్, గోగర్ల గోపాల్, గోవిందుల రమేశ్, జైపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గడ్డం సుధాకర్, దేవేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల, ఫిబ్రవరి 17 : నెన్నెల మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ప్రవీన్, కృష్ణ, శ్రీనివాస్, ఆశయ్య, సత్తయ్య, పలువురు యువకులు పాల్గొన్నారు.

జైపూర్, ఫిబ్రవరి 17 : జైపూర్ మండల కేంద్రంతో పాటు, ఆయాగ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మేడి తిరుపతి, పెద్దపల్లి రమేశ్, బడుగు రవి, ఆకుతోట మల్లేశ్, సుందిళ్ల గట్టయ్య, గోదారి సాయికుమర్, దూట రాజశేఖర్, తుంగపిండి శేఖర్, సాగర్‌రెడ్డి, చెన్ను తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఫిబ్రవరి 17 : బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా కాసిపేట మండలంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున మొక్కలు నాటారు. కేక్ కట్‌చేసి, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఇక్కడ బీఆర్ఎస్ కాసిపేట మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాసుదేవ్, మాజీ సర్పంచులు ఆడె బాదు, అజ్మీరాతిరుపతి, మాజీ డైరెక్టర్ ఏనుగు మంజులారెడ్డి, లంక లక్ష్మణ్, జాడి రాంచందర్, కైలాస్, మచ్చ అశోక్, రంగు రమేశ్, గజానంద్, మచ్చ అనీల్, బాసవేణి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. మందమర్రి ఏరియా కాసిపేట-2 ఇంక్లైన్ గనిపై టీబీజీకేఎస్ నాయకులు సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీ, డీ రిలే ఇన్‌చార్జీలు వెంకటేశ్, పోశం, రాజ్‌కుమార్, కల్లాలి రాజేశ్ మురళీ సత్య ప్రసాద్, శ్రావణ్, తిరుపతి, శ్రావణ్, కుమార్, అర్జున్, రవి, మసూద్, మహేశ్, రమేశ్, అజయ్, సందీప్, దేవేందర్, బాసు, అత్రం మహేశ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఫిబ్రవరి 17 : దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించి కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అక్కల రవి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, నాయకులు గోళ్ల రాజమల్లు, వెంకటరమణ, గొట్ల భూమన్న, కొల్లూరి రవి కుమార్, దొరిశెట్టి కిరణ్‌కుమార్, బొమ్మెన మహేశ్, దూట సాయి, పెట్టెం హరీశ్, గడ్డం స్వామి, హరీశ్, రాకేశ్, పర్శినేని అనిల్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, ఫిబ్రవరి 17 : కన్నెపల్లి మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు జిల్లెల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు ఓడేటి అశోక్, దేవయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తలండి అశోక్, నాయకులు ప్రశాంత్, రాములు, రవి, లింగయ్య, రాజలింగు, భీమయ్య, బాపు, సత్తయ్య, శంకర్, సురేశ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17: రామకృష్ణాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకుడు రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్లు, పోగుల మల్లయ్య, అనిల్‌రావు, రేవెల్లి ఓదెలు, నాయకులు గడ్డం రాజు, జంజుపెల్లి శశికుమార్, పిల్లి సతీశ్, గోనె రాజేందర్, చంద్ర కిరణ్, సాంబార్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 17 : లక్షెట్టిపేట పట్టణంలోని ఐబీ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చంచు చిన్నయ్య, పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గంగాధర్, షేక్ చాంద్, శ్రీనివాస్, తిరుపతి, శంకర్ రావు, సురేశ్, తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, అన్వర్, సత్తయ్య, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంచు చిన్నయ్య

రెబ్బెన, ఫిబ్రవరి 17 : రెబ్బెన మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మండల మహిళాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, మాజీ సర్పంచులు బుర్స పోశమల్లు, బొమ్మినేని అహల్యాదేవి, మాజీ ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచులు కొడిపె వెంకటేశ్, బోమ్మినేని శ్రీధర్, సీనియర్ మహిళా నాయకులు మన్యం పద్మ, బీఆర్ఎస్ నాయకులు పందిర్ల మధునయ్య, పొతిరెడ్డి, ఇంగు మల్లేశ్, జుమ్మిడి అనందరావు, గోగర్ల రాజేశ్, పుప్పాల శంకరయ్య, చింతపురి శంకర్, ఉబెదుల్లా, భుజంగ రావు, అన్నపూర్ణ మురళీగౌడ్, రాపర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో కోటి వృక్షార్చనలో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు మన్యం పద్మ మొక్కలు నాటారు. ఇక్కడ మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, మాజీ డైరక్టర్ ఇంగు మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు అన్నపూర్ణ అరుణ, జుమ్మిడి అనందరావు, తదితరులున్నారు. అలాగే బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఏరియా కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, కేంద్ర కమిటీ సభ్యులు ఓరం కిరణ్, మాంతు సమ్మయ్య, ఫిట్ కార్యదర్శి బొంగు వెంకటేశ్, అసిస్టెంట్ ఫిట్‌కార్యదర్శి చందర్, నాయకులు సంపతి తిరుపతి, దుంపల బాపు, సాగర్, రమేశ్, దేవేందర్, అనీశ్ రెడ్డి, సంజీవ్, అజీమ్, మారుతి, పలువురున్నారు.

వాంకిడి, ఫిబ్రవరి 17: వాంకిడిమండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్, మాజీ బంబార సర్పంచ్ అయూబ్, పార్టీ యువజన అధ్యక్షుడు ఎంగలి రాకేశ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు వినోద్, ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, రియాజ్, అజ్ము, గులాబ్, సంతోష్, యోగదీప్ తదితరులున్నారు.

జైనూర్, ఫిబ్రవరి 17: జైనూర్ మండలంలోని దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీంరావు, కుంర భగవంత్‌రావు, సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, బీఆర్ఎస్ నాయకులు కొలాం శంకర్, నాయకులు మడావి భీంరావు, మారు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ), ఫిబ్రవరి 15 : సిర్పూర్(యూ) మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావు, జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఆత్రం భగవంత్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

కౌటాల, ఫిబ్రవరి 17 : సిర్పూర్ (టీ) మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, భవిత దివ్యాంగుల పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అస్లాం బిన్ అబ్దుల్లా, నియోజకవర్గ కో ఆర్డినేటర్ మంగీలాల్, నాయకులు షేక్ చాంద్, లక్ష్మణ్, రవి, సల్మాన్, భరత్, అరవింద్, విలాస్, గౌతం, సునీల్, ప్రకాష్, సంతోష్, నాగేశ్, షారూఖ్, మొగిలి, శ్రీశైలం తదితరులున్నారు.

కెరమెరి, ఫిబ్రవరి 17 : కెరమెరి మండలంలో మాజీ ఎంపీపీ పెందోర్ మోతీరాం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీటీసీలు రాజయ్య, ఇష్టికర్ అహ్మద్, మాజీ ఉపసర్పంచ్ షేక్ యూనుస్, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

బెజ్జూర్, ఫిబ్రవరి 17 : బెజ్జూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సర్కారు దవాఖానాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు బూస సారయ్య, యూత్ మండలాధ్యక్షుడు దుర్గం తిరుపతి, సీనియర్ నాయకులు ఖాజా మొహినొద్దీన్, నాయకులు ఫసీ, సూర్య ఇస్తారి, కుమ్మరి లక్ష్మణ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి : కేక్ కట్‌చేస్తున్న నాయకులు

కన్నెపల్లిలో..

నెన్నెలలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్ రూరల్ (కోటపల్లి) : కోటపల్లి దవాఖానలో..

జైనూర్ దవాఖానలో..

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 17: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని డీసీపీవో బూర్ల మహేశ్ అన్నారు. ఆదివారం రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన మైనర్ అమ్మాయికి ఆసిఫాబాద్ రాజంపేటకు చెందిన అబ్బాయితో వివాహం జరగాల్సి ఉండగా 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు అందిన సమాచారం మేరకు బాల్‌రక్షక్ సిబ్బంది వెళ్లి వివాహాన్ని అడ్డుకుని అమ్మాయిని సఖీ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. సోమవారం ఇరు కుటుంబాల పెద్ద మనుషులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు, రూ.1 లక్ష జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ చంద్రశేఖర్, రవళి, జమున, సఖీ అడ్మిన్ మమత, సుమలత తదితరులున్నారు.

అక్రమంగా వెలిసిన దుకాణం తొలగింపు

బెజ్జూర్, ఫిబ్రవరి 17 : బెజ్జూర్ మండల కేంద్రంలోని అటవీ క్షేత్రాధికారి కార్యాలయం పరిధిలో గల స్థలంలో అక్రమంగా వెలిసిన దుకాణాన్ని(టేలా/రెకు డబ్బా) డీఆర్వో శ్రావణ్ ఆధ్వర్యంలో సోమవారం తొలగించారు. మండల కేంద్రానికి చెందిన యువకుడు ఆదివారం రాత్రి అటవీ స్థలంలో దుకాణం ఏర్పాటు చేశాడు. దానిని తీసుకెళ్లాలని అధికారులు చెప్పినా ఎవరూ ముందుకు రాలేదు. దీంతో సిబ్బంది పక్కకు తొలగించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. అటవీ స్థలంలో ఎలాంటి దుకాణాలు, సామానులు, తదితరాలను ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు, యానిమల్ ట్రాకర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యాపారవేత్తలను ఓడించండి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17 : విద్యా వ్యాపారం చేసి, తల్లిదండ్రులను దోచుకున్న వారిని ఓడించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్ కోరారు. శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ నాయకుడిగా ఉన్న తనను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జనరల్ ఎన్నికలను తలపించేలా డబ్బు సంచులతో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఆలోచించి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ రాములు యాదవ్, నాయకులు కోమటిరెడ్డి తేజ్‌విత్‌రెడ్డి, సాయి వతన్ పాల్గొన్నారు.

కంటి శిబిరాన్ని వినియోగించుకోండి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 17 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంటి పరీక్షల శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. మార్చి 5వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలాల వారీగా ఎనిమిది ఆర్‌బీఎస్‌కే అంబులెన్స్‌ల ద్వారా నిత్యం 80 నుంచి 100 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు తీసుకువచ్చి పరీక్షలు చేయించి, తిరిగి పాఠశాలకు పంపిస్తునట్లు చెప్పారు. సోమవారం 86 మందికి పరీక్షలు చేసినట్లు, ఇద్దరిని శస్త్ర చికిత్స కోసం రెఫర్ చేసినట్లు వివరించారు. దవాఖాన సూపరింటెండెంట్ పింగిలి హరీశ్ చంద్రా రెడ్డి, కంటి వైద్యులు యశ్వంత్ రావు, శిల్ప, శంకర్, చంద్రబాబు, నోడల్ అధికారి అనిత, ఆర్ఎంవోలు భీష్మ, శ్రీధర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్

23న రాష్ట్రస్థాయి యోగా పోటీలు

మందమర్రి, ఫిబ్రవరి 17 : మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో 23న డ్రీమ్ యోగా అండ్ ఫిట్‌నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇన్విటేషన్ తెలంగాణ యోగా కప్-2025, రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముల్కల్ల శంకర్ తెలిపారు. స్థానిక సింగరేణి యోగా హాలులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 14 కేటగిరీల్లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు ఉంటాయని, కెటగిరీకి ఓ విజేతను ఎంపిక చేసి బహుమతి ఇస్తామని తెలిపారు. అనంతరం 14 కేటగిరీల విజేతలకు మళ్లీ పోటీ నిర్వహించి, విజేతలను చాంపియన్‌గా ప్రకటించి, ఇన్విటేషన్ తెలంగాణ యోగా కప్-2025 అంజేయనున్నట్లు చెప్పారు. అలాగే 365 సూర్య నమస్కారాల విభాగంలో మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలుంటాయని, తక్కువ సమయంలో ఎక్కువ సూర్యనమస్కారాలు ఆవిష్కరించిన వారిని విజేతలుగా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మహిళా, పురుష విబాగంలో యోగా పుత్రిక, యోగ పుత్రులను ఎంపిక చేసి, ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. 400 మంది పాల్గొననున్నారని, నిర్వహణకు 100 మంది ఆర్గనైజర్లు, 50 మంది న్యాయ నిర్ణేతలు సేవలందించనున్నారని వివరించారు. అలాగే యోగా ఉపన్యాస పోటీలు కూడా ఉంటాయని, అన్ని పోటీలను విడివిడిగా ఒకేసారి నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి ఒక్కరోజు ముందుగా వచ్చేవారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు దామోదర్, గంప అనిల్, మద్ది శంకర్, లయోల కుమార్, పూసాల ఓదెలు, కే మచ్చయ్య, చిట్టంపల్లి లక్ష్మయ్య, శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 17 : మండలంలోని వెంకట్రావుపేట ఎక్స్‌రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడి మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నూర శేఖర్ (32) మృతి చెందాడని ఏఎస్ఐ రామయ్య సోమవారం తెలిపారు. శేఖర్ కడెం మండలంలో బంధువుల అంతక్రియలకు హాజరై, బైకుపై తిరిగి వెళ్తుండగా, అడవిపంది అడ్డు రావడంతో అదుపుతప్పి కిందపడిపోయాడు. స్థానికులు అంబులెన్స్‌లో మంచిర్యాలలో ప్రైవేటు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొం దుతూ మృతిచెందాడు. భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

రైలు కిందపడి గుర్తుతెలియని మహిళ మృతి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 17 : మంచిర్యాల, పెద్దంపేట రైల్వే మార్గంలో రైలు కిందపడి గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్ఐ మహేందర్ సోమవారం తెలిపారు. మృతురాలికి 50 నుంచి 55 ఏండుల ఉంటాయని, బ్రౌన్ కలర్ బ్లౌజ్, ఆరెంజ్ కలర్ పూల చీర, ఎడమ చేతికి జనగామ లక్ష్మి, కుడి చేతికి పువ్వు గుర్తు పచ్చ బొట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానలోని మార్చురీ గదికి తరలించినట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు 83285 12176, 94908 71784 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

హాజీపూర్, ఫిబ్రవరి 17 : మండలంలోని కర్ణమామిడిలో పేకాట స్థావరంపై సోమవారం హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ తన సిబ్బందిలో కలిసి దాడి చేశారు. జునగరి చంద్రయ్య, జునగరి దుర్గయ్య, జునగరి సదయ్య, భోగరి సదయ్య, జునగరి కనుకరాజు